# విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు

## ★ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు

ఇబ్రహీంపట్నం, జనవరి 9: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల అమలుకు కృషి చేయాలని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికలు మంగళవారం సంక్రాంతి వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సాంప్రదాయాలను నేటి తరం మర్చిపోకుండా సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ యంయం కొండయ్య పేర్కొన్నారు. మండలంలోని కేతనకొండ గ్రామం ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభా పాటవాలను చూపి వేడుకలలో పాల్గొనడం ముదావహమన్నారు. కళాశాలలో చిన్న చిన్న పూరిగుడిసెలు నిర్మించి సంక్రాంతి వాతావరణం నెలకొల్పారు. రంగవల్లులతో తీర్చిదిద్దారు. సంక్రాంతి వైభవాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా గంగిరెద్దుల విన్యాసాలు కొత్త ఒరవడిని సృష్టించాయని అన్నారు. కళాశాల సెక్రటరీ డా.మహేంద్రనాధ్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో గంగిరెద్దుల విన్యాసం



ఆర్కే కళాశాలలో సంక్రాంతి వేడుకలు

# ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల్లో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో గంగిరెద్దు విన్యాసం

**కేతనకొండ(ఇబ్రహీంపట్నం), జనవరి 9:** సంక్రాంతి సంబరాలను కేతనకొండ ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ ఎంఎం కొండయ్య మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గంగిరెద్దులతో చేసిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కబడ్డీ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మహేంద్రనాథ్, అమరనాథ్, ఏవో రంగయ్య, ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కె ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



ఆర్.కె ఇంజినీరింగ్ కళాశాలలో గంగిరెద్దుల విన్యాసాలు

**ఇబ్రహీంపట్నం, జనవరి 9 (ప్రభన్యూస్) :**మండలంలోని కేతనకొండ ఆర్కె ఇంజనీరింగ్‌కలాశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. కలాశాల చైర్మన్ ఎంఎం కొండయ్య సంబరాలను ప్రారంబించి మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఈ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను నేటి యువత గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్ధినీలు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి రంగోళి కార్యక్రమం నిర్వహించారు. గంగిరెద్దుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హరిదాసుల పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కలాశాల సెక్రటరీ మహేంద్రనాథ్, ప్రధానాచార్యులు రామకృష్ణయ్య, ఏవో రంగయ్య, వివిధ విభాగాల శాఖాదిపతులు పాల్గొన్నారు.

# 'ఆర్కే'లో సంక్రాంతి సంబరాలు

ఇబ్రహీంపట్నం: సంక్రాంతి వచ్చింది తుమ్మెదా.. సరదాలు తెచ్చింది తుమ్మెదా.. గొబ్బియెల్లో.. గొబ్బియెల్లో.. అంటూ కేతనకొండలోని ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ముందుగా కళాశాలలో సంక్రాంతి సంబరాలు మంగళవారం జరిగాయి. కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సంప్రదాయా లను మర్చిపోకుండా ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను జరుపుకోవాలని పేర్కొన్నారు. కళాశాల లో గంగిరెద్దు విన్యాసాన్ని ఏర్పాటు చేశారు. కళాశా లను రంగవల్లులతో నింపారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అం దజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య, ఏఓ డాక్టర్ వీకే రంగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాలలో గంగిరెద్దు విన్యాసం